# 64- సూరె బఖర, ఆలె ఇమ్రాన్ ఘనత

عن أبي هريرة رضي الله عنه أن رسول الله قال ﷺ: ((لا تجعلوا بيوتكم مقابر، إن الشيطان ينفر من البيت الذي تقرأ فيه سورة البقرة))

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"మీరు మీ గృహాలను శ్మశానంగా మార్చకండి. ఏ ఇంట్లో సూరె బఖర పారాయణం జరుగుతుందో ఆ ఇంటి నుండి షైతాన్ అతి దూరంగా ఉంటాడు"**. (ముస్లిం).

عن أبي أمامة الباهلي رضي الله عنه قال: سمعت رسول الله يقولﷺ: **((اقرؤوا القرآن فإنه يأتي يوم القيامة شفيعا لأصحابه، اقرؤوا الزهراوين البقرة و سورة آل عمران فإنهما تأتيان يوم القيامة كأنهما غمامتان . أو كأنهما غيايتان . أو كأنهما فرقان من طير صوافٍّ تحاجّان عن أصحابهما، اقرؤوا سورة البقرة فإنّ أخْذَها برَكة وتركها حسرة ولا تستطيعها البطلة))**

**"ఖుర్ఆన్ చదవండి. అది ప్రళయదినాన తన్ను చదివినవారి పట్ల సిఫారసు చేస్తుంది. రెండు పుష్పములుః సూరె బఖర, సూరె ఆలె ఇమ్రాన్ చదవండి. అవి రెండు మేఘాలుగా లేక రెండు వరుసలో ఎగురుతున్న పక్షుల్లాగా ప్రళయదినాన వస్తాయి. వాటిని చదివినవారి పట్ల అవి వాదిస్తాయి. సూరె బఖర చదవండి. దాన్ని చదివితే భాగ్యం. విడనాడితే దుర్భాగ్యం. మాంత్రికులకు అది సాధ్యపడదు"** అని ప్రవక్త ﷺ తెలిపారని అబూ ఉమామ బాహిలీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (ముస్లిం).

عن أبي مسعود رضي الله عنه قال: قال النبي ﷺ: **((من قرأ الآيتين من آخر سورة البقرة في ليلة كفتاه))**

ప్రవక్త ﷺ ప్రవచించారని, అబూ మస్ఊద్ ఉల్లేఖించారుః **"బఖరా సూరాలోని చివరి రెండు ఆయతుల్ని రాత్రి వేళ పఠించే వ్యక్తికి ఆ రాత్రంతా ఆ రెండు ఆయతులే చాలు"**. (బుఖారి, ముస్లిం).

## విశేషాలుః

1- సూరె బఖర, సూరె ఆలె ఇమ్రాన్ ఘనత.

2– వాటిని చదివినవారి (మోక్షం కొరకు అల్లాహ్ తో) అవి వాదిస్తాయి.

3– సూరె బఖర చదువుతే ఇంటి నుండి షైతాన్ దూరమవుతాడు.

4– సూరె బఖరలోని చివరి రెండు ఆయతుల ఘనత.